# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ.కామ్

బుధవారం
31.12.2025

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి

నిఖార్సయిన పత్రిక

9618616110

8074124190


# జీహెచ్ఎంసీ విభజన ఖాయం

- మూడు కార్పోరేషన్లు
- హైదరాబాద్‌తోపాటు సైబరాబాద్,మల్కాజిగిరి
- 2న శాసనసభలో ప్రకటించనున్న సర్కార్?
- విభజన ప్రక్రియ పూర్తి
- సర్కార్ వద్ద నివేదిక
- ఫిబ్రవరి చివరినాటికి నోటిఫికేషన్

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) విభజన ఖాయమైంది. ఔటర్ రింగ్ రోడ్డు అవలి వరకు 2071 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన కసరత్తు పూర్తయి.. ప్రభుత్వం వద్ద నివేదిక సిద్ధంగా ఉంది. దీని ప్రకారం.. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌తోపాటు కొత్తగా సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నాయి.

12




## అదుపులోనే శాంతిభద్రతలు

➤వార్షిక నివేదిక విడుదల చేసిన డీజీపీ

- మహిళా పోలీసులు భేష్
- మొదటి స్థానంలో తెలంగాణ
- సైబర్ నేరాలు తగ్గాయ్
- రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్
- సీఐడీ విచారణలో నయీమ్ కేసు



తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరి గిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతా పరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు.

13

## ఆరుగురు ఐఏఎస్‌లు బదిలీ

### నల్గొండ కలెక్టర్‌గా బడుగు చంద్రశేఖర్

**హైదరాబాద్:** కొత్తగా నాలుగు కమిషనరేట్ల ఏర్పాటుతో సోమవారమే సీనియర్ ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టిన ప్రభుత్వం ఐఏఎస్‌లను ట్రాన్స్‌ఫర్ చేసింది. ఆరుగురు ఐఏఎస్‌లకు స్థాన చలనం కల్పించింది. జీహెచ్ ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా ఇ.సృజన. టి.వినయ్ కష్ణా రెడ్డి బదిలీ అయ్యారు..నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిజామా బాద్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. నల్గొండ కలెక్టర్‌గా బడుగు చంద్రశేఖర్, నారాయణపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉమాశంకర్ ప్రసాద్, అదిలాబాద్ జాయింట్ కమిషనర్‌గా వై.శ్రీలీల, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్‌గా శృతి ఒర్ఝా నియమితులయ్యారు.



### శాసనసభ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌ల నియామకం



బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్.. శాసనసభలో, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించారు.

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్.. శాసనసభలో, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించారు. శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష ఉప నేతలుగా (డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా) మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. అదేవిధంగా శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిపక్ష ఉప నేతలుగా (డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా) ఎల్ రమణ, పీఎస్ రెడ్డిలను నిర్ణయించారు. మండలిలో పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ చీఫ్ పేరుతో పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది.

### అక్రెడిటేషన్ కార్డులు మరో 2నెలలు పొడిగింపు

**హైదరాబాద్, డిసెంబర్ 30**

జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల జారీకి మరో రెండు నెలల సమయం పట్టనున్నది.దీంతో ప్రస్తుత కార్డుల గడువు ను ఫిబ్రవరి 28 వరకు అధికారులు పొడిగించారు. అలాగే బస్‌పాస్‌ల గడువును కూడా ఫిబ్రవరి చివరివరకు పొడిగించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రస్తుత కార్డులపైనే ఫిబ్రవరి 28వ తేదీ వరకు బస్‌పాస్‌లు జారీ చేయాలని సమాచార, ప్రజాసంబంధాల శాఖ కమిషనర్ మంగళవారం టీజీఆర్‌టీసీ ఎండీకి లేఖ రాశారు.

# ముక్కోటి ఏకాదశి పర్వదినం

**దేవాలయాలను దర్శించిన**
**మాజీ మేయర్ జక్కా దంపతులు**
**మేడిపల్లి : వాస్తవం**



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జిహెచ్ ఎం సి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్ రాఘవేంద్ర నగర్‌లో ఉన్న శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో, బుద్ధానగర్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ప్రభు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పుట్ట లక్ష్మణ్,శంకరయ్య, రాజశేఖర్ రెడ్డి, నర్సి రెడ్డి, బొండుగుల కృష్ణ రెడ్డి, రవీందర్ రెడ్డి, చింతల నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, సంతోష్ రెడ్డి, సుశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## మన గ్రోమోర్‌తో రైతులకు మరిన్ని సేవలు

**కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్**
**వేపూరి తిరుపతమ్మ సుధీర్**
**వాస్తవం : కోదాడ**



నడిగూడెం మండల వ్యాప్తంగా రైతులకు మన గ్రోమోర్ ద్వారా మరిన్ని సేవలు అందించటం సంతోష దాయకమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో మన గ్రోమోర్ ఎరువుల దుకాణంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ఎమ్మార్పీ ధరకే ఎరువులను మందులను విక్రయించాలని యజమాన్యానికి సూచించారు.ఎరువులు విక్రయంతో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంపై రైతులకు తగిన సూచనలు సలహాలు అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నడిగూడెం 1030 వ సెంటర్ అని మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ ప్రతాప్ బాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో గోలి మాల్సూర్, నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్, వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల సోమయ్య,నడిగూడెం ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,గుండు మహేంద్ర ప్రసాద్,కాసాని గోపినాథ్,ఏరియా మార్కెటింగ్ మేనేజర్ తిరుపతి రెడ్డి, ఏరియా కంట్రోలర్ బాలకృష్ణ, స్టోర్ మేనేజర్ కృష్ణ సాయి, ఏఈఓ పిచ్చయ్య, రైతులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,గుండు విజయ రామారావు,పల్లపు నాగేశ్వర రావు, తంగేళ్ల లింగయ్య, పాలక రంగయ్య,శ్రీరాముల సైదులు,పాలకి రవి,దున్నా గురవయ్య,సమద్, సందీప్, శ్రీను,విజయ్,మన గ్రోమోర్ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రయోజనం కోసం స్థల విరాళం

**మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి సోమన్న దాతృత్వం**



**వాస్తవం : తుంగతుర్తి**

గొట్టిపర్తి గ్రామంలో 'ఇందిరా మహిళా శక్తి భవన' నిర్మాణం కోసం మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి సోమన్న 200 చదరపు గజాల స్థలాన్ని గ్రామ పంచాయతీకి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఆయనను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.మహిళల సాధికారతకు సోమన్న చేసిన దానం ఎంతో స్ఫూర్తిదాయకమని వెంకన్న కొనియాడారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిలకల వెంకన్న, సంద వెంకన్న, కేతిరెడ్డి లత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






### తిరిగి ప్రారంభమైన ప్రైవేట్ బ్యాంకులు,

# ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ల ఆగడాలు

**పెద్దపల్లి జిల్లాలో తిరిగి ప్రారంభమైన**
**మైక్రోఫైనాన్స్‌ల ఆగడాలు**
**ప్రవేట్ బ్యాంకుల సిబ్బంది అరాచకాలు**
**గ్రామీణ మహిళలలే టార్గెట్గా ఫైనాన్స్ దందా**
**పోలీస్ అధికారులు పట్టించుకోవాలంటున్న బాధితులు**
**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి జిల్లాలో లోన్లు తీసుకోండి అంటూ ప్రైవేట్ బ్యాంకులు చిన్న చిన్న వ్యాపారస్తులు,మహిళలు, టార్గెట్ చేస్తూ బతిమలాడుతూ పర్సనల్ లోన్లు ఇవ్వడం,తదుపరి వసూలు చేస్తున్నప్పుడు చట్ట వ్యతిరేక కార్యకలాపాలతో తమ తడాఖాలు చూపిస్తున్నారు. ఏజెంట్ల పేరుతో రౌడీల కంటే ఎక్కువగా టార్చర్ చూపించడం మొదలు పెడుతున్నారు. వీరి టార్గెట్ అంతా పరువు కోసం పాకులాడే అమాయకమైన ప్రజలు, వ్యాపారస్తులు, మహిళలు టార్గెట్ చేసి లోన్స్ ఇప్పిచ్చి,అధిక శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు.కట్టకుంటే వేధింపులకు గురి చేస్తున్నారు. లోన్ ఆలస్యమైతే ముఖ్యంగా బాకీ దారులతో పాటు, జమాన దారులు వారి కుటుంబ సభ్యులకు చుక్కలు చూపిస్తున్నారు.కరీంనగర్ జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఫైనాన్స్‌లు క్రెడ్ రైట్ ఫైనాన్స్, ఐ ఫైనాన్స్, బంధన్ బ్యాంక్,బజాజ్ ఫైనాన్స్ మరి ఎన్నో ప్రైవేట్ ఫైనాన్స్‌ల రికవరీ ఏజెంట్లు రెచ్చిపోతూ వేధిస్తున్నారు.పెద్దపల్లి పట్టణంలోని ఒక లేడీస్ టైలర్ షాపు వద్ద అందరి ముందర పచ్చి బూతులు పురాణంతో వేధింపులు చేస్తున్నారు. ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లు గత కొన్ని రోజుల నుండి తమ ప్రతాపం చూపిస్తున్నారు.ఒక మహిళ బిజినెస్ లోన్ తీసుకొని ప్రతి నెల క్రమం తప్పకుండా లోన్ కడుతుండి.రెండు నెలల నుండి బిజినెస్ నడవక ఆమె ఆరోగ్యం క్షీణించి కట్టలేదు.ఏజెంట్లకు నా ఆరోగ్యం బాగాలేదు అని విషయం చెప్పినా కూడా అందరి ముందర వేధింపులు,మహిళా షాపు వద్దకు వచ్చి ఆమెను ఆమె భర్తను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఏజెంట్ల ఫోన్లో ద్వారా, షాపు వద్దకు వస్తూ లోన్ కట్టాలని బెదింపులు గురి చేస్తూ మానసికంగా వేధిస్తున్నారు.చట్ట వ్యతిరేకమైన వేధింపులకు పాలు పడుతూ రౌడీలా ప్రవర్తిస్తున్న రికవరీ ఏజెంట్ల పై, ప్రైవేట్ బ్యాంకులు,ఫైనాన్స్‌లపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు ఎన్నో పెద్దపల్లి జిల్లాలో జరుగుతున్నాయని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.



# ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడుగా స్వామి



వాస్తవం : జగదేవపూర్

జగదేవపూర్ మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్ష కార్య వర్గాన్ని అభినందించి శాలువాలతో సత్కరించి శుభా కాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి జగదేవపూర్ మండలం ఉపసర్పంచులు అందరు కలిసి జగదేవపూర్ మండలం ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా కంచర్ల స్వామిని ఎన్నుకోవడం జరిగింది. ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కంచర్ల స్వామి. ఉపాధ్యక్షులు కస్తూరి అమరేందర్ రెడ్డి, గోవింద్ పావులు, పోకల బాబు రాచ కొండ లావణ్య అంజనేయులు.గౌరవ ఉపాధ్యక్షుడిగా కర్రే యాదగిరి.ప్రధాన కార్యదర్శి బి నాగరాజు.సహాయ కార్యదర్శులు ఎర్రోళ్ల నరేష్,రాజు,కళ్యాణి రాజ్ కుమార్. పోకల రామచంద్రంసలహాదారులు శ్రీనివాస్ రెడ్డి.క్యాషియర్ గణేష్. ప్రచార కార్యదర్శి లక్ష్మణ్.కార్యదర్శులు రేణుక నర్సింలు జయరాజు జహంగీర్ కరుణాకర్లులను ఎన్నుకున్నారు.

## కాటారం మండలంలో యూరియా నిల్వల తనిఖీ

### డీలర్లకు సూచనలు చేసిన జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు



వాస్తవం : కాటారం

కాటారం మండలంలో యూరియా సరఫరా పారదర్శకంగా జరిగేలా జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహాదేవపూర్ సహాయ వ్యవసాయ అధికారితో కలిసి మండలంలోని వివిధ ఎరువుల విక్రయ కేంద్రాలను పరిశీలించారు.డీలర్ కేంద్రాల్లో ఉన్న యూరియా నిల్వలను ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా పరిశీలించి,నిల్వల వివరాలు,అమ్మకాల రిజిస్టర్లు,బిల్లుల నిర్వహణను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డీలర్లకు సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు యూరియా సరఫరా కొనసాగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.ఎక్కడైనా అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### పాత మార్గాల పునరుద్ధరణపై

## ఎమ్మార్వోకు వినతిపత్రం



వాస్తవం : రామగిరి

బేగంపేట గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యల పరిష్కారానికి గ్రామ పాలకులు ముందుకు వచ్చారు.మంగళవారం బేగంపేట సర్పంచ్ మంతెన చంటి,ఉపసర్పంచ్ సందేల రేణుక కుమార్ కలిసి ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలసి,బేగంపేట గ్రామన్ని పరిసర గ్రామాలకు అనుసంధానించే పాత దారులను గుర్తించి,వినియోగంలోకి తీసుకురావాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.కాలక్రమేణా మూసుకుపోయిన ఈ పాత మార్గాల వల్ల గ్రామ ప్రజలు, రైతులు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చారు.ఈ మార్గాలు తిరిగి అందుబాటులోకి వస్తే వ్యవసాయ పనులు,అత్యవసర సేవలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ అంశంపై ఎమ్మార్వో సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.






### డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి,రవాణా

# వివరాలను వెల్లడించిన జియంలు



వాస్తవం : రామగిరి

డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మంగళవారం స్థానిక రామగిరి అతిథి గృహం నందు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో తెలియజేశారు.రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ఆర్.జి-3 ఏరియాకు నిర్దేశించిన 6.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను,4.34 లక్షల టన్నులు అనగా 72 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు,నిర్దేశించిన 60.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 32.59 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 54 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని,అదేవిధంగా 5.20 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ డిసెంబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3 .20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను,1.27 లక్షల టన్నులు అనగా 40 శాతం,ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.07 లక్షల టన్నులు అనగా 110 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అలాగే డిపార్ట్మెంట్ ఓబి వెలికితీత లో ఓసి-1,5.00 లక్షల క్యూబిక్ మీటర్ల లకు గాను 6.32 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 126 శాతం సాధించిందని, ఓసి-2 ,7.50 లక్షల క్యూబిక్ మీటర్ల లకు గాను 7.60 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 101 శాతం సాధించిందని అన్నారు.అలాగే అందరి సహకారంతో రెండున్నర సంవత్సరాలు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించానని,అందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి డిసెంబర్ నెలలో నిర్దేశించిన 1.65 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.18 లక్షల టన్నులు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.నూతన ప్యానెల్ పనులను త్వరలో పూర్తి అవుతాయని,బాధ్యతాయుతంగా నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని,ఉద్యోగులు గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలని అన్నారు.కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వి.వి.సుధాకర్ రెడ్డి,ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫాంటింగ్,జె.రాజశేఖర్,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్,ఐ ఈ డి జి.యం బి.టి.మురళి కృష్ణ,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,డిపియం వి.సునీల్ ప్రసాద్,సీనియర్ పి.ఓ పి.రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో హన్మాజీ పేట,చెక్కపల్లి గ్రామాలలో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మోదీ గిఫ్ట్" పేరుతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ విద్యార్థులకు సైకిళ్ల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పేద , మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు అండగా నిలవాలన్న లక్ష్యంతోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రతిరోజూ ప్రజల మధ్య ఉండి, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టే నాయకుడని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు పాఠశాలలకు సులభంగా చేరుకునేందుకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. కరీంనగర్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషన్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రావు, హన్మాజీపేట సర్పంచ్ జంకే మధు,బొల్లారం సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్, అడ్డిక లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఎదురుగట్ల సర్పంచ్ కటారి సంధ్యా తిరుపతి,అచ్చన్నపేట ఉప సర్పంచ్ దానే తిరుపతి, నమిలిగుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ,వార్డు సభ్యులు జిల్లా ఉప అధ్యక్షులు





బండ మల్లేశం, జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి,మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ, లింగంపల్లి కుంటయ్య, కార్యదర్శులు గుమ్మడి శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు ఆడేపు విజయ్,కల్లెడ్ల నరేష్,కంకణాల రా జు ,ఆది జలంధర్,నల్ల వెంకటరెడ్డి,లింగంపల్లి రాజు, చొప్పరి కరుణాకర్,కొండవీని ప్రశాంత్,మార కరుణాకర్ రెడ్డి, రొడ్ల మహేష్,సింగరవేణి హరీష్,అడ్డిక సంతోష్ రెడ్డి సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం కచ్చితంగా పాటించాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**వేములవాడ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయంలో**
**ఆకస్మిక తనిఖీ**

వాస్తవం : వేములవాడ

విద్యార్థులకు మెనూ ప్రకారం కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం (మానాల)లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్,స్టోర్ రూమ్‌లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు.మెనూ ప్రకారం చికెన్,మటన్,కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు.ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు.



**ఉత్తమ ప్రతిభ కనబరిచిన**

# సింధు విద్యాలయం విద్యార్థులు



వాస్తవం : బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని సింధు విద్యాలయానికి చెందిన విద్యార్థులు ముగ్గురు ఈనాడు ప్రతిభ పాటవా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జగన్ తెలిపారు. సింధు విద్యాలయం హై స్కూల్ కు చెందిన జె. అస్మిక ( పదవ తరగతి ) 22 మార్కులు సాధించినట్లు, అలాగే సాయి ప్రియ (9వ తరగతి) , సుమిత్ (8వ తరగతి) లు 15 మార్కులు సాధించి, ఉత్తమంగా నిలిచారని వివరించారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది ప్రియాంక,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**అందోలు మండల పి ఆర్ టి యు ఆధ్వర్యంలో**

# 2026 క్యాలెండర్- ఆవిష్కరణ



వాస్తవం : అందోల్

పి ఆర్ టి యు టి ఎస్ అందోలు మండల శాఖ (రూరల్,అర్బన్)ఆధ్వర్యం పి ఆర్ టి యు టి ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ ఎ మాణయ్య,మండల విద్యాధికారి శ్రీ బండి కృష్ణ చేతులమీదుగా మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల జోగిపేటలో సంగారెడ్డి జిల్లా 2026 వాల్ క్యాలెండర్,అందోలు మండల శాఖ(అర్బన్,రూరల్)2026 టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరణ గావించారు.ఈకార్యక్రమంలో అందోలు మండల అర్బన్ శాఖ అధ్యక్షుడు ఎస్ నరోత్తం కుమార్, అందోలు మండల రూరల్ శాఖ అధ్యక్షులు బి రాజమల్లు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మంజ్య నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి,వి మహేష్ కుమార చారి,చంటి చంద్రశేఖర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సుభాష్,జిల్లా ఉపాధ్యక్షులు చందా రాజశేఖర్, త్రినాథ్ రావు,జె నవీన్ కుమార్,ఎస్ కృష్ణయ్య,మండల అసోసియేట్ అధ్యక్షులు సంతోష్ కుమార్,ఉపాధ్యక్షులు ఏ మహేందర్,సర్దార్ బేగ్,బి మహేష్,కార్యదర్శులు వి శివకుమార్ ఉపాధ్యాయులు హన్మంత్ రాజ్, రజినీకాంత్,లక్ష్మణ్ పాఠశాల ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు కంటి చూపును

# ప్రసాదిస్తున్న చెన్నూరు లయన్స్ క్లబ్స్

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

మొదటి విడతలో బాగంగా:తేదీ:29-12-2025కంటి ఆపరేషన్ కోసం 50 మందిని రేకుర్తి ఆసుపత్రికి తరలింపురెండవ విడతలో బాగంగా:తేదీ 30-12- 2025 కంటి ఆపరేషన్ కోసం 26మందిని రేకుర్తి కంటి దవాఖానకు తరలించడం జరిగింది.డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో,వైస్ చైర్మన్ లయన్ చిదురా సురేష్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూరు సోమవారం నాడు మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం నిర్వహించగా 102 మంది పేరు నమోదు చేసుకొని బీపీ,షుగర్, కంటి పరీక్షల అనంతరం 82 మందిని కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించినట్లు రేకుర్తి ఆసుపత్రి ప్రతినిధి ప్రభాకర్ ప్రకటించినట్లు,వారిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలించినట్లు,వారికి ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత భోజన వసతి ఉంటుందని చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు




క్లబ్ సెక్రటరీ లయన్ సొదం శ్రీనివాస్,కోశాధి కారి లయన్ నిమ్మల సాగర్,క్లబ్ సభ్యులు లయన్, రావుల మధుకర్,కొమ్మర నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనాలు

**వాస్తవం : అందోల్**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అందోలు మండలంలోని ఆయా గ్రామాలలో ముక్కోటి ఏకాదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అందోల్ లోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఉదయం నుండే భక్తులు వేలాదిగా చేరుకొని ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామిని దర్శనం చేసుకున్నారు. గోవింద నామస్మరణలతో ఆలయం మారు మోగింది, ఉదయం నుండి బార్లు తీరి భక్తులు దర్శనం చేసుకున్నారు. ఈ ఆలయానికి అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు లక్షలు వెచ్చించి పూల తోరణాల డెకరేషన్ చేయించారు. అలాగే మండల పరిధి లోని అక్షంపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది దంపతులు 1500 తులసి మొక్కలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.అలాగే అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి అందోల్ నియోజకవర్గం నుండి కాకుండా పక్క జిల్లాల నుండి కూడా భక్తులు హాజరై వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మఠం బిక్షపతి తన కార్యకర్తలతో ఆందోల్, గడిపెద్దాపూర్ లోని ఆలయాల్లో వెలిసిన శ్రీమన్నారాయణ ని ఆయన ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. అలాగే అందోల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు వేలాదిగా సంగారెడ్డి పట్టణం ప్రాంతంలో ఉన్న వైకుంఠపురంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వార దర్శ నాలు చేసుకున్నారు.



# బిజెపిలో చేరికలు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గీస ఎల్లయ్య సుమారు 100 మంది తన అనుచరుతో యువత,మహిళలు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించిన డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్, జిల్లా ఉపఅధ్యక్షులు బండ మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ ఎదురుగట్ల సర్పంచ్ సంధ్య తిరుపతి, అచ్చన్నపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు జగన్నాథ ఆలయంలో ముక్కోటి ఏకాదశి

**వాస్తవం : చెన్నూర్ అర్బ్**

మంచిర్యాల జిల్లా చెన్నూరులోని జగన్నాథ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది.ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.నేటి వేడుకల విశేషాలు ఇవే: ఇ ఉత్తర ద్వార దర్శనం: ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుంచే స్వామివారు ఉత్తర ద్వారము (వైకుంఠ ద్వారం) గుండా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ ద్వారం గుండా స్వామిని దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం. ఇ బారులు తీరిన భక్తులు: చెన్నూరు పరిసర ప్రాంతాల నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూ లైన్లలో వేచి ఉండి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ప్రత్యేక అలంకరణ: జగన్నాథ స్వామి వారిని పట్టు వస్త్రాలు, విశేష పుష్పాభరణాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణమంతా "గోవింద నామస్మరణ"తో మారుమోగుతోంది. ఏర్పాట్లు: భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెన్నూరు సీఐ దేవేందర్ రావు తన సిబందితో కలిసి పర్యవేక్షిస్తున్నారు కమిటీ వారు తాగునీరు, ప్రసాదం మరియు క్యూ లైన్ల నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు.








## మహాశివరాత్రి జాతరను

# సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలి

**సమన్వయ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**

**వాస్తవం : వేములవాడ**

మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర నిర్వహించనున్న నేపథ్యంలో వేములవాడ లోని భీమేశ్వర సదన్ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశాన్ని మంగళవారం జాతర ఛైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, జాతర ఛైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ లు మాట్లాడారు. భక్తులు భీమేశ్వర ఆలయంలో స్వామి వారి దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని వివరించారు.వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ ఆలయం దాకా, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్ళే రోడ్లలో మరమ్మత్తులు,నిర్మాణాలు పక్కా ప్రణాళిక పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. తిప్పాపూర్ ఆర్ టీ సీ బస్ స్టాండ్‌లో తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దానికి ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు.పారిశుధ్య పనుల నిర్వహణ వేములవాడ మున్సిపల్, జిల్లా పంచాయతి అధికారి సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, ఎక్కడా ఇబ్బంది రాకూడదని స్పష్టం చేశారు. సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ పూర్తి యాక్షన్ ప్లాన్ తో రావాలని తెలిపారు. దర్శనం, వెహికల్ ఇతర పాస్ లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేస్తామని విప్, ఇంచార్జి కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ..మహా శివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని జాతరకు వచ్చే వీఐపీల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని వివరించారు.వేములవాడలో కావాల్సిన సైన్ బోర్డ్స్ సి సి కెమెరాలు ఉంచాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాలంటీర్ లను తమకు అప్పగించాలని వివరించారు. ఈసమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్ డిఓ రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, తదితరులు ఉన్నారు.






## విద్యార్థులు జాతీయ స్థాయి

# ర్యాంకులు సాధించి మంచి పేరు తేవాలి

### పట్టణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎన్.ఆర్.ఎస్ అకాడమీ

### అకాడమీ తరుపున స్కూల్ స్థాపించడం అభినందనీయం

### సీ.బీ.ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వీ.లక్ష్మీనారాయణ






వాస్తవం : కోదాడ

ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు ఇంటర్మీడియట్ కోర్సు కీలకమని,ఆ సమయంలో విద్యార్థులు పట్టుదలతో చదివి ర్యాంకులు సాధించి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సీ.బీ.ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వీ.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్.ఎస్.వీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఎన్.ఆర్.ఎస్.ఐ.ఐ.టీ, మెడికల్ అకాడమీ 3వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కోదాడ వంటి పట్టణ ప్రాంతాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య అందించి, వారిని జాతీయ స్థాయి ర్యాంకర్లుగా తయారుచేస్తున్న ఎన్.ఆర్.ఎస్ అకాడమీ కృషి అభినందనీయమన్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ రూరల్ ప్రాంత విద్యార్థులు సరైన ఫౌండేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్ లేక ఇంటర్మీడియట్ లో రాణించలేక పోతున్నారు.దీనిని అధిగమించేందుకు వచ్చే విద్యా సంవత్సరంలో ఎన్.ఆర్.ఎస్ ఫౌండేషన్ స్కూల్ స్థాపించడం హర్షణీయమన్నారు. 8వ తరగతి నుండి ఐఐటీ, నీట్ లకు ఫౌండేషన్ క్లాసులు నిర్వహించి విద్యార్థులను జాతీయ స్థాయి ర్యాంకర్లుగా మార్చేందుకు,వారు జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అకాడమీ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ సంస్థ ఆవిర్భావం, దానికి గల కారణాలు, సంస్థ లక్ష్యాల గురించి వివరించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన తాను సరైన ఫౌండేషన్ లేక పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు ఈ అకాడమీ స్థాపించినట్లు తెలిపారు. తమ లక్ష్యాలు సాధించేందుకు తమకు సహకరిస్తున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, లెక్చరర్లకు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతనంగా స్థాపించే ఎన్.ఆర్.ఎస్ స్కూల్ లోగోలను లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, అకాడమీ కరస్పాండెంట్ వేణు గోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ.వీ), వైస్ ప్రిన్సిపాల్ పీ. నాగేశ్వర రావు(పి.ఎన్.ఆర్), ఏ వో లు మౌనిక, పీ. ఆర్.వో మల్లికార్జున్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

---

## వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో గల శ్రీ అలివేలు మంగ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 4 గంటల నుండే సుప్రభాత సేవతో మొదలుకొని, స్వామి వారి ఆరాధన కార్యక్రమం దేవస్థాన ఆలయ ఆస్థాన అర్చకులు వేదమంత్రాల పఠనంతో వైభవంగా జరిగింది. అనంతరం జరిగిన స్వామి వారి పల్లకి సేవలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని తమ భక్తి శ్రద్ధలతో స్వామివా రిని ఆలయం చుట్టూ ఊరేగించారు.తర్వాత జరిగిన ప్రత్యేక నక్షత్ర హారతి తీసుకొని భక్తులందరూ స్వామి వారి ప్రసన్నం చేసుకోవడం జరిగింది. తదనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రీతికరమైన తీర్థ ప్రసా దాలు భక్తులందరూ స్వీకరించి స్వామివారి సేవలో తరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సతీసమేతంగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది ఈ ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన ఆలయ సంఘంను ప్రత్యేకంగా అభినందించారు.అదనపు కలెక్టర్ వేణు ఆలయానికి విచ్చేసి స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది.ఈ పర్వదిన కార్యక్రమాలన్నింటినీ పెద్దపల్లి జిల్లా టిఎన్జీఓ అధ్య క్షులు, ఆలయ సంఘం చైర్మన్ బొంకూరి శంకర్ పర్యవేక్షించి,స్వామి వారి అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సంఘ సలహాదారు ప్రభాకర్‌తో పాటు ఆలయ సంఘ సభ్యులు సత్యనారా యణ,సందీప్ రెడ్డి,శ్రీకాంత్,మహేందర్ రెడ్డి,శ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్,శ్రీనివాస గౌడ్,రాజ్ కుమార్,రాకేష్ పాల్గొన్నారు.

---

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



వాస్తవం : చందుర్తి

ముక్కోటి ఏకాదశి సందర్భం గా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని సాధన పాఠశాలలో విద్యార్థులు గోదాదేవి వేశాధారణ లో చిన్నారులు సంజన, కీర్తన, నిదీక్షలతో ప్రదర్శన నిర్వహించగా చూపరులను, భక్తులను ఆకర్షించారు,విద్యార్థులు,ఉపాధ్యాయులు గోవిందనామా స్మరణలతో పాఠశాల నుండి గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆలయంలో మంగళవారం ఉత్తర ద్వారా దర్శనం నిర్వహించారు వేషాధారణలతో ఆకర్షించిన చిన్నారులు, ఆలయ చైర్మన్ మాదాడి కిషన్ రావు, చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ చెన్నమనేని రాజేశ్వరరావ్, ప్రధానోపాధ్యాయులు మమతా,ఉపాధ్యాయులు శిరీష, ఉపాధ్యాయులు మల్యాల మానస, ఆదిత్య, తోట మానస, సోనీ, శోభారాణి పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజుల స్వామిని

# దర్శించుకున్న ప్రభుత్వ విప్



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజుల స్వామిని మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆది శ్రీనివాస్‌కు ఘనస్వాగతం పలికారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.శ్రీ గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంత ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.




# మద్యానికి మంత్రి ..విద్యకు మంత్రి వద్దా?

**మద్యం శాఖకు మంత్రిని పెట్టి.విద్యాశాఖను అవహేళన చేస్తున్న ప్రభుత్వం**

**విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్.ఎఫ్.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

వాస్తవం : మందమర్రి




మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.స్వాతంత్రం, ప్రజాస్వామ్యం,సోషలిజం కలిగి వున్నా ఎస్.ఎఫ్.ఐ జెండాను ఆవిష్కరించిన ఇ.నిఖిల్ జిల్లా సహాయ కార్యదర్శివిద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మందమర్రి మండలంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల వద్ద ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా దాగం శ్రీకాంత్, ఎదునూరి అభినవ్ ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ..భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ 1970 సంవత్సరంలో..కేరళలోని త్రివేంద్రం నగరంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం,సోషలిజం అనే గొప్ప లక్ష్యాలతో, "అధ్యయనం-పోరాటం" నినాదంతో డిసెంబర్ 29,30,31 తేదీలలో కేవలం 8 మంది విద్యార్థులతో ఏర్పడి, నేడు దేశంలోనే 45 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందన్నారు. నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ అలుపెరగకుండా పోరాడుతుందని అన్నారు.. కానీ నేడు దేశంలో పరిపాలిస్తున్నటువంటి మతోన్మాద పార్టీ, విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చి ,అశాస్త్రీయమైన,చరిత్రని వక్రీకరించే విద్యను నేడు విద్యార్థులకు అందిస్తుందని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా..ఇప్పటికీ కూడా.. మద్యానికి మంత్రిని కేటాయించారు గానీ.విద్యాశాఖకి మంత్రిని నియమించకపోవడం చాలా విడ్డూరమన్నారు. దీన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల చదువుపట్ల ఎంత శ్రద్ధ వహిస్తున్నారో విద్యార్థులపై ఉన్న కపట ప్రేమ ప్రజలందరికీ తేటతెల్లమవుతుంది. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్నటువంటి పేద విద్యార్థుల స్కాలర్షిప్ ,ఫీజు రియాంబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో ఉంటూ.. విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కనీస అవసరాలు ,వారి నిత్య సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో.. మందమర్రి మండల విద్యార్థి నాయకులు హర్ష, రవి కుమార్,విష్ణు,శివ వర్మ తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

---

## బాలల సంరక్షణకు అన్ని

# శాఖలు సమన్వయంతో పని చేయాలి

**బాల కార్మిక వ్యవస్థపై జీరో టాలరెన్స్ విధానం అమలు**

**చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు**

**జనవరి 1 వతేది నుండి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం**

**బాలకార్మికులు కనిపిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098,పోలీస్ వారికి సమాచారం అందించండి**

**బజిల్లా ఎస్పీతో సమావేశం నిర్వహించిన ఎస్‌సిపిసిఆర్ సభ్యురాలు మర్రిపెల్లి చందన**

వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)






రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే తో కలసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై వివిధ శాఖలతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపెల్లి చందన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో జనవరి 1 వతేది నుండి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపెల్లి చందన కోరారు.ఈసందర్భంగా చందన మాట్లాడుతూ..చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయించడం,పనులలో పెట్టుకోవడం నేరమని,అలా చేస్తే సంబంధిత యజమానులపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థపై ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానంను కఠినంగా అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే బాలల రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి పునరావాస కార్యక్రమాలు చేపట విధంగా ప్రణాళికలు సిద్ధం చయాల్సిన బాధ్యత వివిధ శాఖల అధికారులపై వుందని, బాల కార్మిక రహిత సమాజమే మనందరి లక్ష్యం పనిచేయాలని తెలియజేసారు.అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ....బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, బాల కార్మికులపై ఫిర్యాదులు అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జనవరి 1 వతేది నుండి 31వ తేదీ వరకు జరిగే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య ఆధ్వర్యంలో జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ డివిజన్ లలో ఎస్ఐ స్థాయి అధికారి వివిధ శాఖల అధికారులతో రెండు టీమ్ లు ఏర్పాటు చేసి జిల్లాలో పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలుపరిశ్రమలు,హోటల్స్,వ్యాపార సముదాయాలు, గోదాములు,మెకానిక్ షాపులు, హోటల్స్, ఇటుక బట్టిలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.18సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయిస్తున్న వారిపై 2025 సంవత్సరంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ లో 22 మందిపై క్రిమినల్ కేసులు చేసి 129 సంరక్షించడం జరిగిందని గుర్తుచేశారు.ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిడబ్ల్యుసి చైర్పర్సన్ అంజయ్య, ఎస్ఐ లు,వివిధ శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లాకప్ డెత్ ఘటనలో ప్రధాన కారకుడు

# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి



మాదిగ మహిళా సంఘం మునగాల మండల ఇన్చార్జి వెంపటి ప్రమీల మాదిగ

వాస్తవం : కోదాడ

మునగాలమండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మాదిగ మహిళా సంఘం మండల ఇంచార్జీ వెంపటి ప్రమీల, షేక్ లతీబీ, రాణి గార్లు దీక్షను సంద ర్భించి సంఘీభావం తెలిపారు.అనంతరం మాదిగ మహి ళాసంఘ నాయకురాలు వెంపటి ప్రమీల మాదిగ మా ట్లాడుతూ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో జరు గుతున్న రిలే నిరాహార దీక్షలకు మాదిగ మహిళా కమి టీ తరుపున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో ప్రధాన కారకుడు అయినా చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డే అన్నారు. అయి తే ప్రధాన కారకుడుగా ఉన్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కేవలం కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం గారిని సస్పెండ్ చేయడం దారుణ మైన చర్యను అన్నారు. కుల వివక్షతను పోలీసు ఉన్నతా ధికారులు పాటిస్తున్నారని అన్నారు. చిలుకూరు ఎస్సై రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే సస్పెండ్ చేయడం లేదు అని అన్నారు. తక్షణమే ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ డిమాండ్లను నెరవేరేంతవరకు మందకృష్ణ మాదిగ పిలు పుమేరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈకార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, ఎం.ఎస్.పి. రాష్ట్ర నాయకులు యాత్ర వీరాస్వా మి మాదిగ, ఎం.ఎస్.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తప ల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్య దర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,విహెచ్పిఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు నూకపంగు గురువయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల నాయకులు ఎల్ శ్రీను, లింగరాజు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులు సహకరించాలి

### సర్పంచ్ దున్నా శ్రీనివాస్

వాస్తవం : కోదాడ



నడిగూడెం మండలం గ్రామపంచాయతీ అభివృద్ధికి వి శ్రాంత ఉద్యోగులు సహకరించాలని నడిగూడెం మండ లం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. మంగళ వారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యా లయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉ ద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నడిగూడెం మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో మండల విశ్రాంత ఉద్యోగులు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ను పూలమాల వేసి శాలు వాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారా నికి చొరవ చూపుతానని తెలిపారు.ఈ సందర్భంగా సన్మానించిన విశ్రాంత ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి. ఇబ్రహీం, మండల కార్యవర్గ సభ్యులు తూము వెంకటేశ్వరరావు, దున్న అంజయ్య,వేపూరి రాములు,మామిడి నరసింహారా వు,శ్రీమతి పి.విజయమ్మ, సీనియర్ పెన్షనర్లు షేక్ హబీ బుద్దీన్, షేక్ ఇబ్రహీం, రణబోతు అప్పిరెడ్డి, యలకా వెంకట్ రెడ్డి,పందిరి వెంకటరెడ్డి, ఏనుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై కేజీ వీల్స్‌తో నడపొద్దని వినతి

వాస్తవం : అడ్డగూడూరు



కొత్తగా వేసిన ఆర్ అండ్ బి రోడ్డు పై కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు నడపకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అడ్డగూడూరు ఎస్ఐ వెంకట్ రెడ్డికి లక్ష్మీదేవికాల్వ గ్రామయువకులు ఈ మేరకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ల క్ష్మీదేవికాల్వ నుండి ధర్మారం వరకు గల ఆర్ అండ్ బి రోడ్డుపై కేజ్‌వీల్స్ తో ధర్మారం గ్రామ రైతులు ట్రాక్టర్లు నడపడం వలన రోడ్డు గుంతల మయంగా మారి తొం దరగా పాడవుతుందని,రోడ్లపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌ను నడ పరాదని..ఒకవేళ రోడ్డు మీదకు ట్రాక్టర్‌ను తీసుకు వస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కొత్తగా వేసిన ఆర్ అండ్ బి రోడ్లపై ట్రాక్టర్ కేజ్‌వీల్స్ తో నడపడంతో రోడ్డు పగుళ్ల పోతుందని,20 సంవ త్సరాల వరకు ఉండవలసిన రోడ్డు రెండు మూడు సంవత్సరాలకే పాడవు తుందని,ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడే రోడ్డును పాడు చేయకుండా రైతులకు, రై తు కూలీలకు వివరించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కా రం చూప వలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ వెంకన్న, పసుమటి సుధీర్ కుమార్, బండి సతీష్, ఆకుల హరీష్ తదితరులు ఉన్నారు.

# ఎంపీడీవో రాణికి సన్మానం



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని సుల్తాన్ పే ట్ గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన రాజేశ్వ రావ్ మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి రాణిని ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాణి సర్పంచ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాభివృద్ధికి సహకారం అందించాలి

### ఆర్జీ త్రీ జి.యంను సన్మానించిన రచ్చపల్లి పాలకవర్గం



వాస్తవం : రామగిరి

తమ గ్రామాభివృద్ధికి సింగరేణి సంస్థ ద్వారా సంపూర్ణ సహకారం అందించాలని రచ్చపల్లి గ్రామసర్పంచ్ కన వేన స్వప్న శ్రీనివాస్ ఆర్జీ త్రీ జి.యం ఎన్.సుధాకర్‌ను కోరారు.మంగళవారం ఆర్జీ త్రీ జి.యం సుధాకర్, ఓ సీపీ 2 పీ.ఓ రాజశేఖర్‌లను రచ్చపల్లి గ్రామపంచాయ తీ పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘ న సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆమె గ్రామ స మస్యలను జి.యం దృష్టికి తీసుకువచ్చారు. ఆనాడు సింగరేణి సంస్థ కోసం తాము సర్వం ధారపోశామ ని,తమకు ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో పలు సమస్యలు ఉన్నాయన్నారు. సూరయ్యపల్లి నుండి రచ్చ పల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ వెళ్ళటానికి సరైన రోడ్డు వసతి లేదని, నిత్యం రాకపోకలు సాగించే ఈ రహదారి పూర్తిగా గుంతలమయమై ఇబ్బందులు పడు తున్నామన్నారు.ఈ రహదారికి డబుల్ రోడ్డు మంజూ రీ చేయాలని,అలాగే కమ్యూనిటీ హాల్ లో డిన్నర్ హాల్ మంజూరు చేయాలని కోరుతూ జి.యం కు విన తిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పం చ్ గుర్రం సృజన సదానందం,వార్డ్ మెంబెర్ గుర్రాల స్వప్న రాంమూర్తి,సింగనవేన కీర్తన కుమార్,జాగిరి భూమేష్,మాజీ వార్డ్ మెంబెర్ కొల్లూరి భాగ్య నాగరా జు,ఆశాడాపు సాయి తదితరులు పాల్గొన్నారు.




## దళిత సర్పంచ్ అభ్యర్థి పై దాడి చేసిన

# నిందితున్ని వెంటనే అరెస్ట్ చేయాలి

ఓడిపోయిన దళిత సర్పంచ్ అభ్యర్థి పై

దాడిచేయటం దుర్మార్గం

పోలీస్ ఉన్నత అధికారుల విచారణ నిష్పక్షపాతంగా జరపాలి

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి




సిద్దిపేట జిల్లా అనాజీపూర్ గ్రామానికి చెందిన పారునంది యాదగిరి తాజాగా అనాజీపూర్ సర్పంచ్‌గా పోటిచేసిన ఓడిపోయిన అభ్యర్థి మాదిగ సామాజిక వర్గానికి చెందిన పారునంది యాదగిరి పై దాడి చేసిన ముదిరాజ్ కులానికి చెందిన నీల స్వామి పై విచారణ త్వరితగతిన పూర్తిచేసి చట్టపరమైన చర్యలు తుసుకోవాలని మంగళవారం నాడు గజ్వేల్, ప్రజ్ఞాపూర్ ఏసిపి అఫీస్ కు వచ్చిన సందర్భంగా బాధితుడు యాదగిరిని డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణుతో కలిసి పోలిస్ ఉన్నత అధికారులను కొరారు. ఈ సందర్భంగా దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ..తాజాగా జరిగిన సర్పంచ్ ఎలక్షన్ లో అనాజీపూర్ గ్రామ సర్పంచ్ గా పోటిచేసిన పారునంది యాదగిరి ఓడిపోవడంతో నిరూత్సహంతో, ఒకింత బాధతో ఉన్న యాదగిరి కుటుంబాన్ని అకారణంగా కలుగజెసుకొని గతంలో కేసులున్న వ్యక్తి ముదిరాజ్ కులానికి చెందిన నీల స్వామి మరికొంత మంది ఈ నెల 25 వ తేది నాడు యాదగిరి కుటుంబంపై మూకుమ్మడి దాడిచేసి,స్కూటీ నుండి రాడ్ గుంజి గువ్వలు పలిగేలా కొట్టిన వారందరిపై చట్టపరంగా కఠిన చర్యలు తిసుకోవాలని డిమాండ్ చేశారు. ఎసిపి అధికారులు విచారణ త్వరితగతిన పూర్తిచేసి నిజనిజాలు తెల్చి నిందితులను శిక్షించి బాధుతునికి చట్టపరంగా రక్షణ కల్పించాలని కోరారు. లేని యెడల దళిత సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చెస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కర్రొని దుర్గేష్, రాములు, పర్శరాములు, కృష్ణ, రాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో చలించిన చిన్ని హృదయాలు

పసిపిల్లల్లో వికసించిన చిట్టి చేతుల మానవత్వం

మనిషి పుట్టుకే ఇతరులకు సేవ చేయడానికంటున్న చిన్నారులు

వాస్తవం : మందమర్రి



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు దాతృత్వాన్ని చాటుతూ తల్లిదండ్రులు,బంధువులిచ్చిన రూపాయి,రెండు రూపాయలను కూడ పెట్టుకుని డబ్బులనీ విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా..తమ చిట్టి జేబుల్లో దాచుకున్న చిన్న మొత్తాన్ని పేదవారికి దానం చేసి, పట్టణ ప్రజల్ని ఔరా.. అనిపిస్తూ.. మానవ జన్మ అంటే..ఇతరులకు సేవ చేయడమే తప్పా..మరోటి లేదు అంటూ..మానవజీవన రహస్యాన్ని సభ్య సమాజానికి సాటిచెబుతున్నారు.వివరాల్లోకి వెళితే వాళ్లంతా కల్లాకపటం తెలియని చిన్నారులు.. మందమర్రి మండలం ఫిల్టర్ బెడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులుచలికి వణుకుతూ – రోడ్లమీద ,బస్టాండ్లలో ఉన్న అనాథ వృద్ధులను చూసి చలించి పోయారు. వారి కోసం చేస్తున్న సేవా కార్యక్రమంలో ఆ చిన్నారులు చెయ్యి కలిపారు. పాత్రికేయులు జనార్ధన్ ఆధ్వర్యంలో.. అనాథ వృద్ధులకు బ్లాంకెట్ల పంపిణీకి చిట్టి చేతులతో విరాళాలు సేకరించి 2500/- రూపాయలను వృద్ధుల బ్లాంకెట్ల పంపిణీ కోసం అందజేశారు. ఈ సందర్భంగా " మానవ సేవయే మాధవ సేవగా స్పందించిన చిన్నారులను ఉపాధ్యాయులు వారి సేవా గుణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో..పాత్రికేయులు జనార్ధన్ ,ఉపాధ్యాయులు ఉమాదేవి,భీమ్ పుత్ర శ్రీనివాస్,లలిత, రవి విద్యార్థులు పాల్గొన్నారు..

# విద్యార్థిని క్షేమమే లక్ష్యంగా కళాశాల యాజమాన్యం

బస్ ప్రమాదంలో గాయపడిన

విద్యార్థిని మేఘనకు ఆర్థిక సహాయం

రూ.50 వేల చెక్కు అందజేసిన ప్రిన్సిపాల్ కల్పన

వాస్తవం: గోదావరిఖని




ఇటీవల జరిగిన బస్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పడాల మేఘనకు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పెద్దపల్లి జిల్లా ఇం టర్మీడియట్ విద్యాధికారిణి డి. కల్పన రూ.50 వేల ఆర్థిక సహాయం అందజే శారు.ప్రమాదంలో గాయపడిన మేఘన ప్రస్తుతం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హెచ్ ఇ సి రెండవ సంవత్సరం చదువుతోంది. కళాశాల లెక్చరర్లు, విద్యార్థినులు మరియు సిబ్బంది సహకారంతో సమకూర్చిన ఈ మొత్తాన్ని ప్రిన్సిపాల్ కల్పన మేఘన తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ,మేఘన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవ సరమైతే ప్లాస్టిక్ సర్జరీ కోసం దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా, మానసికంగా ధైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థినులు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెన్నెముక దెబ్బతిన్న బాధితునికి చేయూత

ఆర్థిక సాయం అందజేసిన కొమ్ము నరేష్ యాదవ్



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని అర్అడ్అర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గుగ్గులోతు భాస్కర్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదం కారణంగా వెన్నెముక దెబ్బతిని మంచానికి పరిమితమైనారు. అదే గ్రామానికి చెందిన కొమ్ము నరేష్ యాదవ్ కు విషయం తెలుపగా ఆ కుటుంబానికి రూ 5000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారి కుటుంబానికి ధైర్యం చెబుతూ మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ముందుకు వచ్చి గుగ్గులోతు భాస్కర్ కుటుంబానికి అండగా నిలబడాలని అన్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, బాబు,రాజయ్య,స్వామి,స్వామి,కృష్ణ,శేఖర్,యాదయ్య, ప్రశాంత్,బాలరాజ్,శ్రీకాంత్,జహీందర్,శ్రీకాంత్, సాయి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య క్షత్రియ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఆర్య క్షత్రియ సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా ఉగిలే (గంగు) శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బోరుగాయ ప్రసాద్,క్యాషియర్‌గా అంబిరి శేఖర్,కోశాధికారిగా లింగంపెల్లి తిరుపతి,పాలక వర్గ సభ్యులు గాఊగిలే (పెద్దోళ్ల )శ్రీనివాస్‌పకిడే రామ కృష్ణ లను ఏకగ్రీవంగా అరే క్షత్రియ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగు శ్రీనివాస్ మాట్లాడుతూ... సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ కుల మిత్రుల సంక్షేమం, ఐక్యత కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు,సభ్యులు,యువకులు,పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఓనర్లకు

## అవగాహన కార్యక్రమం నిర్వహణ



వాస్తవం : మాడుగులపల్లి

మాడుగులపల్లి మండల కేంద్రంలో రోడ్డు భద్రత నియమాల గురించి,వెహికల్ డాక్యుమెంట్స్ ప్రాముఖ్యత గురించి,డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడపడం మరియు మద్యం తాగి వాహనాలను నడిపినట్లయితే జరిగే అనర్థాల గురించి మంగళవారం ఎస్ ఐ ఎస్.కృష్ణయ్య ఆటో డ్రైవర్లు మరియు ఓనర్లకు అవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు ఓనర్లు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరం



ముఖ్య అతిథులుగా హాజరైన
నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

వాస్తవం : మాడుగులపల్లి

మాడుగుల పల్లి మండలంలోని ధర్మపురం గ్రామంలో కీర్తిశేషులు శ్రీమతి కొండేటి ముత్తమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా కొనసాగింది. మదర్ థేరిసా ఎడ్యుకేషన్ సొసైటీ దీప్తి గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూటేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి బాగోగులను చూసుకోవడమే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి మెగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆరోగ్య శిబిరానికి వచ్చి నటువంటి వివిధ గ్రామాల ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం పట్ల నిర్వాహకులైన ఫౌండేషన్ చైర్మన్ టిపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య చేస్తున్న సేవలను వారు ఈ సందర్భంగా అభినందించారు. వైద్యశిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ ఆరోగ్య పరిక్షలు బిపి షుగర్ ఏంటి స్కోప్ తదితర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు అవసరమైన మందులు కళ్లద్దాలు తదితర వైద్య సామాగ్రిని ఉచితంగా అందజేశారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లను,వైద్య సిబ్బంది ని ఈ సందర్భంగా ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత,డాక్టర్లు కొండేటి సౌమ్యశ్రీ ప్రమోద్ కుమార్,డా:కే. దీప్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, స్థానిక సర్పంచ్ కొత్త దశరథ, సైదిరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు రాజకీయ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడ్కోల్‌లో మహిళలకు
# ఇందిరమ్మ చీరల పంపిణీ



వాస్తవం : బాన్సువాడ

బాన్సువాడ మండలంలోని తాడుకోల్ గ్రామంలో మంగళవారం మహిళలకు ఇందిరమ్మ చీరలను సర్పంచ్ అందె రమేష్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఇంటింటా సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయనీ అన్నారు ఇటీవల నాపై ఎంతో బాధ్యతతో నన్ను గ్రామస్తులు సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకొని రావాలన్నారు. ప్రజల సమస్యలు నా సమస్యగా భావించి ముందుండి నడిపిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంతి నాయకులు గంగుల గంగారం మధుసూదన్ రెడ్డి లక్ష్మా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగులు ఆందోళన



వాస్తవం : కోదాడ

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ దేశ వ్యాప్త నిరసనలో భాగంగా కోదాడలో అన్ని బ్యాంకుల యూనియన్లు ఆందోళన చేపట్టాయి. మంగళవారం సాయంత్రం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) ప్రధాన శాఖ ఎదుట వివిధ బ్యాంకుల ఉద్యోగులు,సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల పని దినాల డిమాండ్ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉందని,కేంద్ర ప్రభుత్వం దీనిపై మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, కొత్త నియామకాలు చేపట్టాలని వారు కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల ప్రతినిధులు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్,చీఫ్ మేనేజర్ వీరస్వామి,వెంకటరత్నం,ఉమా మహేష్,చిట్టిబాబు,రాము,నందన్ రెడ్డి, సౌజన్య,రమ్య,సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలానికి మంత్రి వివేక్ రాక

వాస్తవం : అడ్డగూడూరు

మండల కేంద్రంలోని అడ్డగూడూరు ధర్మారం రోడ్డు వెంబడి నిర్మిస్తున్న ఐటిఐ, ఏటిసి నూతన భవన నిర్మాణ శంకుస్థాపన స్థలాన్ని మంగళవారం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం 11 గంటలకు రూ. 7.5 కోట్ల నిధులతో ఐటిఐ ఏటీసి భవన నిర్మాణ శంకుస్థాపనను కార్మిక,ఉపాధి,శిక్షణ,కర్మాగారాల,గనులు భూగర్భ శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వారితోపాటు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యే వేముల వీరేశం,బత్తుల లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఐటిఐ ఏటీసి భవన నిర్మాణంతో నిరుద్యోగయువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మండలం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి



సర్పంచులు, ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఎంపీ ఓ ప్రేమలత, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జోజి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి,వైస్ చైర్మన్ చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ విద్యాసాగర్,సోమన్న,సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ,రవీందర్ రావు,చిరంజీవి, బొమ్మగాని లక్ష్మయ్య,పలు గ్రామాల నూతన సర్పంచులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఐఓసీ కార్యాలయంలో టిపిటిఎఫ్ నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను మంగళవారం సాయంత్రం గజ్వేల్ డివిజన్ ఆర్డిఓ చంద్రకళ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రావణ్ కుమార్,మండల విద్యాధికారి వై కృష్ణ,టిపిటిఎఫ్ జోన్ కన్వీనర్ జల్లెల్ల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ బి రాజులు, జిల్లా మహిళా కార్యదర్శి బి మంజుల, పూర్వ అధ్యక్షులు ఏ రామచంద్రం, గజ్వేల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, విద్యాసాగర్, వర్గల్ మండల అధ్యక్షులు పర్వతం నరసయ్య, జగదేవపూర్ మండల అధ్యక్షులు అక్కారం సత్తయ్య, సీనియర్ ఉపాధ్యాయులు శంకర్, పరమేశ్వర్, ఎన్ మల్లేశం సీపీఐ నాయకులు రాజేశం, ఉపాధ్యాయులు వి శ్రీనివాస్, దీవెన, బంగ్లా వెంకటాపూర్ ప్రధానోపాధ్యాయులు వేణు,ఉపాధ్యాయురాలు గీతాంజలి,రిటైర్డ్ ఉపాధ్యాయులు చంద్రం,రాములు,డి శ్రీనివాస్, మధుసూదన్ రావు పాల్గొన్నారు.



# ప్రమాదంలో వ్యక్తి మృతి

## మైనర్ డ్రైవింగ్ నిర్లక్ష్యం వల్లే మృతి

వాస్తవం : కోనరావుపేట

ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. మైనర్ ట్రాక్టర్ డ్రైవింగ్ వృద్ధి చెందినట్లు మృతుని కుటుంబీకులు తెలిపారు. కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో మంగళవారం అందించిన ఫిర్యాది వివరాలు ఇలా ఉన్నాయి. రుద్రంగి చింతమణి తండా గుగులోత్ సుకునా (70 )సంవత్సరాల తన చిన్న కుమారుడు గుగులోత్ గంగాధర్(25) ఇసుక లోడింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు .సోమవారం రాత్రి గంగాధర్ తన సహచరులతో కలిసి ఇసుక లోడింగ్ పనికి వెళ్లాడు.అదే రాత్రి కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామ పరిధిలోని ఏకలవ్య మోడల్ స్కూల్ సమీపంలో ప్రమాదం జరుగుతుందని తెలిసి కూడా దేగవత్ వినోద్ మైనర్ బాలుడు దేగవత్ చరణ్ అను అతనికి ట్రాక్టర్ నడిపేందుకు అనుమతించగా,అతడు వేగంగా, నిర్లక్ష్యంగా నిడిపి ట్రాక్టర్‌పై ప్రయాణిస్తున్న సమయంలో, గంగాధర్ ట్రాక్టర్ ఇంజిన్, ట్రాలీ మధ్యనున్న చాసిస్‌పై నిలబడి ఉండగా, రోడ్డులో ఉన్న గుంతల కారణంగా కింద పడిపోయాడు. వెంటనే ట్రాలీ టైరు అతని తలపైకి వెళ్లడంతో తీవ్ర గాయాలు కాగా 108 అంబ్యులెన్స్‌కు సమాచారం ఇవ్వగా,అంబ్యులెన్స్ సంఘటన స్థలానికి చేరుకునే లోపే గంగాధర్ గాయాల కారణంగా మృతి చెందాడు.



ట్రాక్టర్‌ను మైనర్ దేవగవత్ చరణ్ నడిపించగా, అతనికి డ్రైవింగ్ రాకపో యినప్పటికీ ప్రమాదం జరుగుతుందని తెలిసినా దేవ గవత్ వినోద్ అతనికి ట్రాక్టర్ నడిపేందుకు అనుమతించాడని ఆరోపిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరగా కోనరావుపేట ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి కేసు న మోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

# బీసీ సంఘం యువత అధ్యక్షుడుగా రాజకుమార్

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సి



పెద్దపల్లి జిల్లా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం యువత అధ్యక్షుడు గా తమ్మాడ బోయిన రాజ్ కుమార్ ను నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ రాజకుమార్ చాలా కాలంగా బీసీ సమస్యలపై పోరాడుతున్నారని అందుకే ఆయన కు పెద్దపల్లి జిల్లా యూత్ భాధ్యతలు అప్పగించినట్టు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటించారు. అయితే ఈ సందర్భం గా రాజ్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా లో బీసీ కులాల బలం పెరిగిందని మొన్నటి సర్పంచ్ ఎ న్నికల్లో అధిక స్థానాలు బీసీలు కైవసం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు.తనకు బీసీ యూత్ లీడర్ గా బాధ్యతలు ఇచ్చిన నరేందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# స్కాలర్‌షిప్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)





ప్రి,పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ప్రి, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు, తదితర అంశాలపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా అధికారులు, ఎంఈఓలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తులు లక్ష్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు.అర్హులైన విద్యార్థులు అందరు ప్రి, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అన్నారు. స్కాలర్షిప్ నమోదు కోసం ఎవరికైనా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకుంటే వాటిని వెంటనే సంబంధిత విద్యార్థికి అందించే బాధ్యత సంబంధిత తహసీల్దార్ చూసుకోవాలని స్పష్టం చేశారు. అర్హులైన అందరు విద్యార్థులు పోస్ట్ ,ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం నమోదు అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీఈఓ వినోద్ కుమార్, డీఎస్సీడీఓ రవీందర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ భారతి, ఎల్డీఎం మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

# జోష్ పెంచిన వన్నారం సర్పంచ్





వాస్తవం : రామడుగు

రామడుగు మండలంలోని వన్నారం గ్రామ సర్పంచ్ గుంట ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రతి వార్డులో రోడ్లను చదును చేసారు,కొక్కెరకుంట నుండి వన్నారం వెళ్లే దారిని శుభ్రం చేసి తీవ్వకి అడ్డుగా ఉన్న చెట్లని తొలగించారు.గ్రామ శివారులో గల సుద్దాలపల్లి తోవ్వకి ఇరువైపులా ఉన్న చెట్లను జేసిబితో తొలగించారు. ప్రాణ స్వీకారం చేసిన వారం రోజుల్లోనే ప్రజా సమస్యలను పట్టించుకుంటూ అభివృద్ధికి ముందుకు సాగుతున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందారి లక్ష్మణ్, మాజీ ఎంపిపి జవ్వాజి హరీష్, మాజీ సర్పంచ్ రాజమల్లు, అందె రాజు,వార్డు సభ్యులు,కారో బార్, పొన్నాల అజయ్, ఇజ్జాతుళ్ళ,గ్రామం ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓ సిల బహిరంగసభను విజయవంతం చేయాలి



**11న వరంగల్ కు తరలిరావాలని పిలుపు**

**బహిరంగ సభ గోడ ప్రతిని ఆవిష్కరించిన**

**ఆర్ బి వి ఆర్ ఆర్ జిల్లా సంఘం**

శంకరపట్నం : వాస్తవం

జనవరి 11న వరంగల్ జిల్లాలో ఓసిల సింహం గర్జన సభను విజయవంతం చేయాలని ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సీతారాంపూర్ లోని రెడ్డి సంఘం పంక్షన్ హాలులో ఓ సి జే ఎ సి ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హన్మకొండ నగరంలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఓ సి ల బహిరంగ సభ గోడ ప్రతిని ఓ సి జె ఏ సి రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల నరసింహ రెడ్డి, ప్రచార కార్యదర్శి జి. స్వామి రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు సమ్మిరెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి, నరసింహ రెడ్డిలు మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర స్థాయి ఓసి కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓసీలు బహిరంగ సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు గన్ను మహేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు దారం జగన్నాథ రెడ్డి,దాసరి రాంరెడ్డి,ద్యావ భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక నాయకులు భూంపెల్లి రాఘవ రెడ్డి, రేకులపెల్లి రవీందర్ రెడ్డి, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, కంట్రరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.




# పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధ్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : మంచిర్యాల జిల్లా ప్రతినిధి





వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి ఈ.శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత లతో కలిసి డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, పశు వైద్య - పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు మాత్రమే కాకుండా వాణిజ్య పంటలు, కూరగాయల సాగు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా వరి పంట సాగు విస్తీర్ణం అధిక మొత్తంలో ఉన్నందున రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూల ప్రాంతాలను గుర్తించాలని,పంట సాగుతో కలిగే లాభాలపై రైతులకు వివరించి సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. తద్వారా జిల్లాకు నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందుతుందని, రైతులకు ఆర్థికంగా లాభం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నమోదు అయిన సాగు విస్తీర్ణానికి అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, జిల్లాలో యూరియా పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకారం అవసరమైన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం యూరియా అందించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు వైద్య - పశుసంవర్ధక శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు.




# జీహెచ్ఎంసీ విభజన ఖాయం

**మూడు కార్పొరేషన్లకు రెడీ**

**హైదరాబాద్‌తోపాటు సైబరాబాద్, మల్కాజిగిరి**

**150 డివిజన్లతో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్**

**76 డివిజన్లతో సైబరాబాద్, 74 డివిజన్లతో మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ల ఏర్పాటు**

**2న శాసనసభలో ప్రకటించనున్న ప్రభుత్వం?**

**విభజన ప్రక్రియ పూర్తి.. సర్కారు వద్ద నివేదిక**

**ఫిబ్రవరి చివరి నాటికి తుది నోటిఫికేషన్**

హైదరాబాద్ డిసెంబరు 30 :

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) విభజన ఖాయమైంది. ఔటర్ రింగ్ రోడ్డు అవలి వరకు 2071 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన కసరత్తు పూర్తయి.. ప్రభుత్వం వద్ద నివేదిక సిద్ధంగా ఉంది. దీని ప్రకారం.. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌తోపాటు కొత్తగా సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నాయి. అయితే జనవరి 2న అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై స్పష్టత వస్తుందంటున్నారు. విస్తరిత జీహెచ్ఎంసీలో 12 జోన్లు, 300 డివిజన్లు ఉండగా.. ఆరు జోన్లు, 150 డివిజన్లతో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కానుంది. నార్సింగి నుంచి శామీర్‌పేట సమీపంలోని జీనోమ్ వ్యాలీ వరకు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌గా, కీసర నుంచి పెద్ద అంబర్‌పేట వరకు మల్కాజిగిరి కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయనున్నారు. సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో 76 డివిజన్లు, మల్కాజిగిరి కార్పొరేషన్‌లో 74 డివిజన్లు ఉంటాయని తెలుస్తోంది.జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. అందుకు అనుగుణంగా ఇప్పటికే పోలీసు కమిషనరేట్లను ఏర్పాటు చేసింది. నాలుగు పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన జీవోలను సోమవారమే ఇచ్చింది. అంతేకాకుండా టౌన్‌ప్లానింగ్ విభాగాన్ని కూడా సర్కిళ్లు, జోన్లు, డివిజన్లుగా వర్గీకరించింది. త్వరలోనే వాటర్ వర్క్స్, విద్యుత్, ట్రాఫిక్ తదితర విభాగాలను కూడా మూడు కార్పొరేషన్ల ఏర్పాటు ప్రణాళిక పరిధికి తగినట్లు పునర్విభజన చేయాలని నిర్ణయించింది.  కాగా, హైదరాబాద్ కార్పొరేషన్‌కు ప్రస్తుతం ఉన్న జీహెచ్ఎంసీ కార్యాలయాన్నే కొనసాగిస్తుండగా.. కొత్తగా ఏర్పాటు చేయనున్న సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు సరికొత్త భవనాలు నిర్మించాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. దీనికోసం కొత్తగా ఏర్పడే ఈ రెండు కార్పొరేషన్లకు 10 ఎకరాల చొప్పున కేటాయించనుందని తెలిసింది. మొత్తంగా మూడు కార్పొరేషన్ల ఏర్పాటుకు కావాల్సిన ప్రక్రియలన్నింటినీ ముందుగానే పూర్తిచేసి...దానికి చట్టపరంగా చేయాల్సిన కార్యాచరణ పూర్తి చేసి ఫిబ్రవరి నెలాఖరుకుగానీ, మార్చిలో గానీ తుది నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

## జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్‌లో

# కాలుష్య నివారణ చర్యలు ఎక్కడ?

వాస్తవం : జైపూర్





మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.కొత్తగా 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎస్టిపిపి నుండి వచ్చే దుమ్ము,ధూళిలో వచ్చే కెమికల్స్ వల్ల ప్లాంట్ చుట్టు ప్రక్కల గ్రామాలైన పెగడపల్లి,గంగిపల్లి, ఎల్కంటి, జైపూర్ లలో అనేక రకాలైన చర్మ వ్యాధులు, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు,క్యాన్సర్,పుట్టే పిల్లలు వైకల్యంతో పుట్టడం,సంతాన లేమి ,స్త్రీలకు గర్భాశయ వ్యాధులు ప్రబలుతున్నాయి.అయినా ఎస్టిపిపి ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని ప్రభావిత గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొత్తగా ఏర్పాటుచేయబోయే 800 మెగావాట్ల ప్లాంట్ వల్ల కాలుష్యం ఇంకా పెరిగే అవకాశం ఉందని దాని వల్ల తాము బతికే పరిస్థితి ఉండబోదని తమ ఆవేదనను చెందుతున్నారు. సంవత్సరానికి ఒకసారి ప్రభావిత గ్రామాల్లో ఎస్టిపిపి మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నా అవి కేవలం పేరుకే పరిమితం తప్ప తమకు ఎటువంటి ప్రయోజనం లేదని,తమకు అన్ని వసతులతో కూడిన సింగరేణి హాస్పటల్ ను నిర్మించాలని ప్రజలు కోరుతున్న యజమాన్యం మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.కాలుష్య నియంత్రణకు చర్యలు శూన్యంఎస్టిపిపి గాలి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవట్లేదని ప్రభావిత గ్రామాల ప్రజలు తెలిపారు. ఎన్ టి పి సి తరహాలో గ్రామాల్లో మొక్కల పంపిణీ చేయట్లేదని,చెట్ల పెంపకం చేయట్లేదని దానివల్ల గాలి కాలుష్యం ఎక్కువగా పెరుగుతుందని ప్రజలు తెలిపారు.తమ పశువులు ప్లాంట్ నుండి వచ్చే విషపు గాలి వల్ల అనేక రోగాల పాలు అవుతున్నాయని,ప్లాంట్ నుండి వచ్చే బూడిద పంటపొలాల్లో పడి దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ఎస్టిపిపి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రభావిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి బకాయిలపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**మిరియాల రాజిరెడ్డి**

**జనోదయ:గోదావరిఖని :** సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలపై ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్ ) అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థకు ఇప్పటివరకు ట్రాన్స్‌కో, జెన్‌కోల నుంచి బొగ్గు అమ్మకాల ద్వారా బకాయిలు రూ. 47 వేల కోట్లకు చేరుకున్నాయని వీటిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే 24 వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోవడంతో సింగరేణి సంస్థ కార్మికులకు జీతాలు చెల్లించడానికి ఓవర్ డ్రాఫ్ట్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనికి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని..ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తీవ్రమైన రాజకీయ జోక్యంతో తమ ఇష్టం వచ్చిన రీతిలో సింగరేణి సొమ్మును వాడుకుంటూ దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు.సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోతున్న.. ఆ విషయంలో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీ యూసీ ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టీయూసీలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సింగరేణి నిధుల దుర్వినియోగంపై సంస్థకు రావాల్సిన బకాయిలపై సింగరేణి సంస్థ ద్వారా పూర్తి వివరాలతో కూడిన శ్వేత పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కార్మికులకు సంబంధించిన ఎలాంటి సమస్యలు పరిష్కారం చేయలేదని సింగరేణి సంస్థ నిర్వీర్యం అవుతున్న పట్టించుకోవడంలేదన్నారు. ఇవి చాలదన్నట్లు టీబీ జీకేఎస్ పై నోరు పారేసుకుంటూ విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో టీబీజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, నాయకులు నూనె కొమ రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు అదుపులోనే..

**వార్షిక నివేదిక విడుదల చేసిన డీజీపీ**

**హైదరాబాద్, డిసెంబర్ 30:** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలు కూడా శాంతి భద్రతలు కాపీ ఎలక్షన్స్ అన్ని నిష్పక్షపాతంగా జరిగేలా కాపాడామని డీజీపీ అన్నారు. తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సెస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా శిఖా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33% క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2. 28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసుల్లో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు. తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల



డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 % పెరిగాయని.. అలాగే మహిళలపై దాడుల కేసులు 2.90 % పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13% తగ్గిందని, కిడ్నాప్‌లు 10% , వేధింపుల కేసులు 9% తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23% రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీఫండ్ చేసినట్లు తెలిపారు.ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ ల్యాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొన వద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.